# ఈనాడు

## తూర్పుగోదావరి

మంగళవారం 8 మే 2018 •• 16 పేజీలు




కార్యక్రమంలో పాల్గొన్న వర్సిటీ వీసీ రామకృష్ణారావు, సిబ్బంది

## స్వీయరక్షణపై విద్యార్థినులకు శిక్షణ ఇవ్వాలి

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: బాలికలు, మహిళలు తమను తాము రక్షించుకునే విధంగా కళాశాలలు స్వీయరక్షణపై శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు చేపట్టాలని జేఎన్టీయూకే ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొఫెసర్ రామకృష్ణారావు సూచించారు. బాలికలు, మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులకు నిరసనగా వర్సిటీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సోమవారం కాకినాడలో చేపట్టిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఆడపిల్లలకు సమాజం అండగా ఉండాలని, ఆడ, మగ తేడాలేకుండా పిల్లలను తల్లిదండ్రులు సమానంగా చూడాలని సూచించారు. మహిళలపై అకృత్యాలకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు మాట్లాడుతూ మహిళల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవంగా మెలగాలన్నారు. ప్రిన్సిపల్ జీవీఆర్ ప్రసాదరాజు మాట్లాడుతూ భవిష్యత్తులో దారుణాలు చోటుచేసుకోకుండా విద్యార్థి స్థాయి నుంచే అవగాహన కల్పించి మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ కె. పూర్ణానందం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.


# సాక్షి 24/7

తూర్పుగోదావరి

మంగళవారం 8-5-2018

గరిష్టం 38.7° / కనిష్టం 28.0°

EAST GODAVARI


## మహిళల రక్షణకు చైతన్య ర్యాలీలు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలంటూ రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకూ సోమవారం ర్యాలీ నిర్వహించారు. జేఎన్‌టీయూకే ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీను ఇన్‌చార్జి వీసీ రామకృష్ణారావు, రిజిస్ట్రార్ వీవీసుబ్బారావు జెండా ఊపి జేఎన్‌టీయూకే ప్రధాన ద్వారం నుంచి ప్రారంభించారు. రంగరాయ వైద్యకళాశాల మీదుగా భానుగుడి సెంటర్ వరకూ ఆడబిడ్డకు రక్షగా నిలిచి కదులుదాం అంటూ ర్యాలీగా వెళ్లారు. బాలికలను చిన్నచూపు చూడటం మానుకోవాలని ఇన్‌చార్జి వీసీ రామకృష్ణారావు పేర్కొన్నారు. రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా, విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ పూర్ణానందం, ఓఎస్‌డీ రమణ, కళాశాల ప్రిన్సిపాల్ జీవీఆర్‌ప్రసాద్‌రాజు, అధ్యాపకులు సుమలత, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



భానుగుడి సెంటర్‌లో ర్యాలీ నిర్వహించిన జేఎన్‌టీయూకే అధికారులు